

వివరాలు మెయిన్‌లో

కమ్యూనిస్టులు శతాబ్దంగా త్యాగాలు చేస్తున్నారు...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శుక్రవారం | 31 అక్టోబరు , 2025 | పేజీలు : 06

# రైతులను కదిలిస్తే కన్నీళ్లే....

### 25 ఎకరాలకు ఎకరా కూడా నిలబడలేదు
### నోటికాడ పంటను నేల పాలు చేసిన మొంథా
### ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకోలు



**ప్రజాపక్షం/ కోదాడ:** మొంథా తుఫాన్ ప్రభావంతో కోదాడ నియోజవర్గ వ్యాప్తంగా వేల ఎకరాలలో వరి పంట, వందల ఎకరాలలో పత్తి నేలరాలి రైతులకు కన్నీటి మిగిల్చినాయి. నియోజకవర్గ వ్యాప్తంగా ఏరైతును కదిలించిన కనీటిపర్యంతమవుతున్నారు. నోటికాడికి వచ్చిన పంట తుఫాన్, గాలి ధుమారంతో నేల రాలి కనీస పెట్టుబడి కాదుగదా తిండి గింజల మంది దిగుబడి రాదని ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. సాగర్ నిండుగా ఉండటంతో అనేక మంది చిన్నకారు రైతులు తమ ఒకటి , రెండు ఎకరాలతో పాటు 10 నుండి 25 ఎకరాల వరకు కౌలు తీసుకుని లక్షలాది రుపాయాలు అప్పుచేసి పెట్టుబడులు పెట్టిన కౌలు రైతు పరిస్థితి మరి దారుణంగా మారింది. ప్రస్తుత పరిసిక్థతిలో పెట్టిన పెట్టుబడులు వచ్చు పరిస్థితి లేక సహాయం కోసం రైతులు ప్రభుత్వం వైపు దీనంగా చూస్తున్నారు. నియోజవర్గంలో సాగర్ నీటితో కాకుండా బోర్లు, బావులతో సాగు చేసి రైతుల పంటలు కోత దశకు చేరుకున్నాయి. ఒకటి, రెండు రోజులలో చేతి కోస్తదనుకున్న వరి నేల పాలుకావడంతో రైతులు కంటనీరు వత్తుకుంటున్నారు.



**25 ఎకరాలకు ఒక్క ఎకరం నిలబడలేదు**
**వెంకటేశ్వర్లు**

నడిగూడెం మండల పరిధి కాగితరామచంద్రాపురం గ్రామానికి చెందిన కౌలు రైతు నీలకరం వెంకటేశ్వర్లు తనకున్న 7 ఎకరాలతో పాటు సమీప రైతులకు చెందిన 18 ఎకరాలను కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నడు. పంట సాగుకు సుమారు 7 లక్షల రుపాయాలు అప్పు చేసి పెట్టుబడి పెట్టినాడు. గత మూడు రోజులుగా మొంథా తుఫాన్‌తో ఒక్క ఎకరం మిగలకుండా 25 ఎకరాల పంట పొలం నెలకొరిగింది. చేతి కొచ్చిన పంట నెలకొరిగిందని పెట్టిన పెట్టుబడులు రావాలని ఆ రైతు తీవ్ర ఆందోళన చెందుతున్నాడు.



**ఒక్కరోజు ఆగితే పంట ఇంటికి**
**వెంకటేశ్వర్లు( కాపుగల్లు )**

తుఫాన్ ఒక్కరోజు ఆగి న్నట్లుయితే పంట ఇంచికి చేరేది. తన 5 ఎకరాల పంట కలర్ వచ్చింది. కోత మిషన్ మాట్లాడి కోయించేందుకు సిద్దమవుతున్న తరుణంలో ఒక్కసారిగా మొంథా తుఫాన్‌తో పంట పూర్తిగా నెలకొరిగింది. ధాన్యం తడవడంతో సరైన దిగుబడి రాదని పెట్టిన పెట్టుబడులు వస్తాయే, రావో తెలియని పరిస్థితి. ప్రతి గింజను రైతులు మ్యాచర్ల పేరుతో గ్రేడింగ్ కాకుండా ప్రతి గింజకు సరైన ధరను ప్రకటించి కోనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి.

### క్షేత్రస్థాయిలో అధికారుల పరిశీలన

మొంథా తుఫాన్ బాధిత రైతుల పంట పొలాలను గురువారం స్థానిక, మండల స్దాయి వ్యవసాయా ధికారులు పరిశీలించారు. ఈ సందరబగా వారు



## దెబ్బతిన్న పంటపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలి : జిల్లా కలెక్టర్

**ప్రజాపక్షం/నూతనకల్** : మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాల వల్ల దెబ్బతిన్న పంటపై, నీట మునిగిన పంటపై పూర్తిస్థాయి నివేధిక ఇవ్వాలని వ్యవసాయ అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. గురువారం నూతనకల్ మండలం మిర్యాల గ్రామంలో ఏర్పుల రామలింగంకి చెందిన పత్తి పంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్ని ఎకరాలలో సాగు చేశారని కలెక్టర్ రైతును అడుగగా నాలుగు ఎకరాలలో సాగు చేశానని ఒక్కసారి పత్తి తీశామని రెండోసారి తీయుటకు సిద్ధం అయ్యేలోపు వర్షంతో తడిచి పత్తి దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నూతనకల్ తాళ్ళసింగారం రోడ్డులో తుమ్మలచెరువు అలుగుపోయటం వల్ల నీట మునిగిన పంటను పరిశీలించారు. పొలాల్లో నీరు పోయేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ ఏఈని అలాగే పంటనష్టంపై నివేధిక ఇవ్వాలని ఆదేశించారు. రైతులు త్వరగా మా భూములకు పట్టాలు ఇవ్వాలని కలెక్టర్‌ని కోరగా మీ సమస్య త్వరలో పరిష్కారం కాబోతుందని ఇప్పటికే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, నోటీసులు ఇచ్చి సర్వే చేశామన్నారు. త్వరలో మీకు పట్టాలు ఇచ్చి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే సూర్యాపేట దంతాల పల్లి రోడ్డులో గుండ్ల సింగారం వద్ద పాలేరు వాగుపై ఉన్న బ్రిడ్జిని పరిశీలించారు. అంతకుముందు నూతనకల్ వద్ద ఉన్న మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోదాంను ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిష్టర్‌ను పరిశీలించారు. ఎన్ని గన్ని సంచులు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు గన్ని సంచులు త్వరగా సరఫరా చేయాలని ఆదేశించారు. అక్కడే ఉన్న హమాలీలతో మాట్లాడారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడిఓ సునీత, ఏఓ మల్లారెడ్డి, ఎంపిఓ శశికళ, ఏఈఓ భవ్య ఉన్నారు.

## ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పండి
### నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/మాడుగుల పల్లి :** వర్షానికి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలను ఆదేశించారు. గురువారం ఆమె జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తో కలిసి మాడుగుల పల్లి మండలం, చిరుమర్తి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాగా మొంథా తుఫాను కారణంగా గడచిన రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఐకెపి కేంద్రంలోని ధాన్యం తడిసి రంగు మారిపోగా ధాన్యం కొనుగోలు విషయంలో చిరుమర్తి కొనుగోలు కేంద్రానికి అనుసంధానం చేసిన రైస్ మిల్లుతో సమన్వయం చేసుకుని ధాన్యం దించుకునేలా చూడాలని డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి కి సూచించారు. ఎక్కువ రోజులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉంచవద్దని, వర్షాలను దృష్టిలో ఉంచుకొని దాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలని చెప్పారు. టార్పాలిన్లు,లారీల సమస్య లేకుండా ముందే చూసుకోవాలన్నారు. నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యం వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అయితే ఈ కేంద్రంలో కేవలం నలుగురు రైతులకు చెందిన ధాన్యం మాత్రమే వర్షానికి తడిసిపోయి రంగుమారిపోయినట్లు డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు వివరించారు. కొనుగోలు కేంద్రాలలో వర్షానికి ధాన్యం తడవకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, డిఎస్ఓ వెంకటేష్, పౌరసరఫరాల డిఎం గోపికృష్ణ, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు .



## విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/వేములపల్లి:** విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏడిఈ రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాలు కురిసే సమయంలో విద్యుత్ తీగలు, ట్రాన్స్ పార్మర్ల దగ్గర ఉండవద్దన్నారు. చిన్నారులను బయటికి వెళ్లకుండా చూడాలన్నారు. వ్యవసాయ భూముల దగ్గర గ్రామాలల్లో ప్రమాదకరంగా విద్యుత్తు లైన్లు ఉన్నట్లయితే సమాచారం అందివ్వాలన్నారు. అనంతరం గ్రామంలో ఉన్న విద్యుత్ లైనులు పరిశీలించి ప్రమాదకరంగా ఉన్న వాటిని తొలగించారు. ఏఈ నాగరాజు, లైన్మెన్ వెంకటేశ్వర్లు, జేఎల్ఎం లచ్చయ్య, హెల్పర్ సైదిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమంగా దత్తత నేరం



**ప్రజాపక్షం/వేములపల్లి:** అక్రమ దత్తత చట్టరీత్యా నేరమని ఆడపిల్లలను అక్రమంగా దత్తత ఇచ్చిన విక్రహించిన చట్టపరంగా శిక్షించబడతారని సిడిపిఓ చంద్రకళ అన్నారు. గురువారం శెట్టిపాలెం ఇటిక్యాల 21వఅంగన్వాడి కేంద్రాలను ఆమె సందర్శించారు. అనంతరం ఆడపిల్లలు ఉన్న ఇళ్లను సందర్శించి రెండో కానుపు మూడో కాన్పులో ఆడపిల్లలు ఉన్న గృహాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని, అంగన్వాడీ టీచర్స్ సుభద్ర యాదమ్మ, ఆయాలు జలంధ్ర, గర్భిణీలు బాలింతలు, చిన్నపిల్లలు ఉన్నారు.

## రక్తదాన శిబిరం



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** పోలీసుల అమరవీరుల స్మారక వారోత్సవాలలో భాగంగా యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో తుర్కపల్లి మండలం తీర్మాలపురం గ్రామానికి చెందిన నాయకులు రక్తదానం చేశారు. తుర్కపల్లి ఎస్సై తక్యుద్దీన్ పిలుపు మేరకు యాదగిరిగుట్ట పట్టణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి హాజరై రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చాడ కరుణాకర్ రెడ్డి, బోయిన కొండలు, డొంకెన జహంగీర్ యాదవ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఎఫ్‌సిఐ సౌత్ జోన్ అడిషనల్ జోనల్ సెక్రటరీగా లోడి రామకృష్ణ గౌడ్

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** ఈ నెల 26న బెంగళూరులో జరిగిన ఆల్ ఇండియా ఎఫ్‌సిఐ ఎంప్లాయిస్ యూనియన్ బికెఎన్‌కె సంగ్ సౌత్ జోన్ కాన్ఫరెన్స్ సమావేశంలో మండల కేంద్రానికి చెందిన లోడి రామకృష్ణ గౌడ్‌ను సౌత్ జోన్ అడిషనల్ జోనల్ సెక్రెటరీగా ఐదు సంవత్సరాల కాల పరిమితికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తుఫాన్ కారణంగా మండలంలో దెబ్బతిన్న వరి పొలాలను వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గురువారం మండల పరిధిలోని తుంగపాడు, వెంకటాద్రిపాలెం, గోగువారిగూడెం గ్రామాలతోపాటు పలు గ్రామాల్లో తుఫాన్ కారణంగా వరి పంటలు నేలవాలగా ఇన్చార్జి ఏడీఏ సైదానాయక్ క్షేత్రస్థాయిలో పర్యటించి పొలాలను పరిశీలించి మాట్లాడారు. మిర్యాలగూడ మండలంలో మొత్తం 42,500 ఎకరాల్లో వరి పంట సాగు చేయగా అందులో సుమారు 6,720 ఎకరాల్లో వర్షాల కారణంగా నేలవాలినట్లు నిర్ధారించామన్నారు. కాగా మిర్యాలగూడ డివిజన్ పరిధిలో మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి, వేములపల్లి, మాడ్గులపల్లి మండలాలోల రైతులు మొత్తం 1.16లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా కురిసిన అకాల వర్షాలతో సుమారు 11,164 ఎకరాల్లో వరి పంట నేలవాలిందన్నారు. అదేవిధంగా పత్తి పంట మొత్తం 20,280 ఎకరాల్లో సాగు చేయగా 65 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు తెలిపారు. అదేవిధంగా మిర్చి పంట 50 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఏవోలు, ఏఈవోలు పంట నష్టాన్ని నిర్ధారిస్తూ పూర్తి నివేదికను సిద్ధ చేస్తున్నారని మొత్తం డివిజన్ పరిధిలో ఇప్పటివరకు 11,279 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు గుర్తించామని తెలిపారు. దెబ్బతిన్న పంటల వివరాలను ఉన్నతాధికారులకు నివేదించామని, అధికారుల సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు షఫి, రమేష్, కృష్ణ, గోపి, రైతులు లింగయ్య, రవీందర్, రాంబాబు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం



**ప్రజాపక్షం/హాలియా:** హాలియాలోని సాయిబాబా మందిరం నిర్మించి రెండు దశాబ్దాలు ఐన సందర్భంగా పెద్ద ఎత్తున ఆలయంలో ఉత్సవాలు నిర్వహించారు. ఆలయం నిర్మాణం జరిగి 20 సంవత్సరాలు ఐన సందర్భంగా 20వ వార్షికోత్సవ ఉత్సవాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చేపట్టారు. గురువారం ఉదయం నుండే ఆలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులను, దాతలను, ప్రముఖులను ఆలయ కమిటీ సన్మానించారు. ఉదయం సాయిబాబా విగ్రహానికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సాయిబాబాను ప్రత్యేకంగా అలంకరించి పూజలు ప్రారంభించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. 20వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు తేలపోలు శేఖర్, ప్రధాన కార్యదర్శి బాణానోతు సక్రు నాయక్, కోశాధికారి మిట్టపల్లి శివకుమార్, ప్రముఖులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిట్టి పోలు యాదగిరి, హాలియా కమిషనర్ రామ దుర్గారెడ్డి, మిట్టపల్లి వాసులు, కుక్కడపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో వైన్స్ షాపులు వద్దు

వైన్స్‌లు ఊరికి దూరంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్, ఎక్సైజ్ శాఖ సిఐకి వినతి

**ప్రజాపక్షం/మోత్కూర్ :** కొత్తగా ఏర్పాటు చేయబోయే వైన్స్ షాపులను మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో జనాలకు ఇబ్బందులకు గురి చేసే మద్యం దుకాణాల (వైన్స్ షాపులు) ఊరికి దూరంగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానిక మున్సిపల్ కమిషనర్‌కు, ఎక్సైజ్ శాఖ సిఐకి మోత్కూరు మండల డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనావాసాల మధ్య వైన్స్ షాపులను ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం, మద్యం మత్తులో మహిళలూ వెళుతుంటే విచక్షణ రహితంగా మాట్లాడుతూ అసభ్యంగా ప్రవర్తించారని, వాహనాలు అతివేగంతో నడుపుతూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఊరికి చివరగా ఉంచడం వల్ల వాహనాలు నిలుపడం ట్రాఫిక్ సమస్యలు లేకుండా, ప్రజలకు, మహిళలకు ఇబ్బందులు ఉండవని తెలిపారు. పక్క మండలాలు గుండాల, ఆత్మకూరు, దేవరుప్పుల, వలిగొండ, అడ్డగూడుర్‌లో ఉన్నట్లు మోత్కూరులో ఊరికి దూరంగా ఉండెలా చూడాలని వినతి పత్రంలో కొరారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మండల డెవలప్మెంట్ ఫోరం ప్రధాన కార్యదర్శి కనిమొళ నర్సయ్య, గుండగొని రామచంద్రు గౌడ్, బిసి రిజర్వేషన్ పోరాట సాధన సమితి అధ్యక్షుడు బుర్ర శ్రీను, శ్రీను యాదవ్, సురేష్ మందుల, గుండు శ్రీను, పోచం కన్నయ్య, చిర్రబోయిన కోమురయ్య, పోల్నేని స్వామి రాయుడు, మనోహర చారి, పల్లపు సమ్మయ్య, అలకుంట్ల నర్సింహా, అన్నెపు సతీష్ పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి శ్రద్ధ చూపటం అభినందనీయం



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి విద్యాభివృద్ధికి శ్రద్ధ చూపటం అభినందనీయమని మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, డాక్టర్ రాంమ్మూర్తి యాదవ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సుమారు రూ.50వేల విలువైన సీలింగ్ ఫ్యాన్స్, ట్యూబ్‌లైట్స్‌ను తన సొంత నిధులతో అందజేశారు. వాటిని విద్యార్థులకు అందజేసి వారు మాట్లాడుతూ విద్యార్థినిలు చదువుకునే వాతావరణం మరింత అనుకూలంగా ఉండేలా కృషి చేస్తామన్న పటేల్ రమేష్ రెడ్డి త్వరలోనే సుమారు రూ.5లక్షల వ్యయంతో ఆధునిక కంప్యూటర్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, నేరెళ్ల మధు, జ్యోతి కరుణాకర్, షేక్ ఫారుక్, యాట వెంకన్న, ప్రిన్సిపాల్ శ్రీవాణి, వైస్ ప్రిన్సిపాల్ మౌనికశ్రీ, అధ్యాపకులు శ్రీవిద్య, శివలీల పాల్గొన్నారు.




## శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి దివ్య మంగళా శాసనములతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 31వ తేదీ నుండి నవంబర్ 5వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు తెలిపారు. నవంబర్ 1వ తేదీన శేష వాహన సేవ, 2న హనుమత్ వాహన సేవ, 3వ తేదీన సోమవారం స్వామివారి కల్యాణ మహోత్సవం, 4వ తేదీన సుదర్శనా నారసింహ ఇష్టి, నవంబర్ 5న చక్ర తీర్థము, గరుడ వాహన సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని లక్ష్మి నరసింహ స్వామి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.

## బిఎస్‌పి ధర్నా గోడ పత్రిక విడుదల



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** బీసీ రిజర్వేషన్ల కొరకు బీఎస్పీ ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ బహుజన సమాజ్ పార్టీ తుర్కపల్లి మండల అధ్యక్షుడు చింతకింది సత్తయ్య ఆధ్వర్యంలో గురువారం తుర్కపల్లిలో గోడపత్రిక వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి సల్ల భిక్షపతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్స్ అంశాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చాలనే ఏకైక డిమాండ్‌తో బిఎస్పీ ధర్నా నిర్వహిస్తుందని, ఈ ధర్నాలో బీసీ మేధావులు, విద్యార్థులు, బుద్ధి జీవులు, బీసీ సంఘాల నాయకులు, బిఎస్పీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న తరలి వచ్చి విజయవంతం చేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ జిల్లా కోశాధికారి రాపోలు నరసింహారెడ్డి, పల్లెపాటి జమ్మయ్య, కోట శంకరయ్య, కొంతం రామ్ నరసయ్య, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఎకరాకు రూ.30వేల పరిహారం ఇవ్వాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేల నష్ట పరిహారం అందించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం ఆయన మండలంలోని గూడూరు గ్రామంలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వరి పంటను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆరుగాలం కష్టించి వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంట తుఫాన్ కారణంగా నేలవాలి దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వ్యవసాయాధికారులచేత క్షేత్రస్థాయిలో సర్వే చేయించి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 30వేల చొప్పున నష్ట పరిహారం అందించి ఆదుకోవాలన్నారు. ఆయన వెంట వీరేపల్లి వెంకటేశ్వరు, రవినాయక్, పిలుట్ల సైదులు, రవీందర్‌నాయక్, సత్యనారాయణ, బదావత్ శ్రీను, మోతిలాల్, రవి, మానేందర్, శేఖర్, శంకర్ పాల్గొన్నారు

## రైతులను ఆదుకోవాలి

**ప్రజాపక్షం/వేములపల్లి:** అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులకు 40 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని బిజెపి మండల అధ్యక్షుడు పెదమాం భరత్ అన్నారు. గురువారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో అకాల వర్షాలకు నీట మునిగిన పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎకరానికి 40 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చిర్ర సాంబమూర్తి ,కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చెల్లమల్ల సీతారామరెడ్డి,పెదమాం ప్రసాద్, చక్కని ఉపేందర్,మజ్జిగపు రామిరెడ్డి,మాతంగి ప్రభాకర్, సోమయ్య,అనిల్,మహేష్,సతీష్ పాల్గొన్నారు.

## నష్టపరిహారం చెల్లించాలి



**ప్రజాపక్షం/గరిడేపల్లి** : మండలంలోని వెలిదండ గ్రామంలో ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు యానాల సోమయ్య డిమాండ్ చేశారు. తుఫాన్ వల్ల వరి, పత్తి, మిరప పంటలు వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని అధికారులు పర్యటించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఎకరానికి రూ.45వేల చొప్పున నష్టపరిహారాన్ని చెల్లించాలని, రెండవ పంట కోసం రైతులకు రైతుబంద్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిక్షమయ్య, అలువాల ప్రసాద్, శ్రీకాంత్, వెంకటేశం, కిరణ్, సత్యనారాయణ, గోపి, రామారావు, కిరణ్, కాశయ్య పాల్గొన్నారు.

## రెండు ఆవులు మృతి



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామంలో గత రెండు రెజులుగా కురిసిన భారీ వర్షాలకు బుధవారం రాత్రి రైతు నరాముల యాదయ్యకు చెందిన ఆవుల షెడ్డూ పై కప్పు కూలీ రెండు ఆవులు మృతి చెందడంతో రైతు యాదయ్య కన్నీరు మున్నీరుగా విలపించాడు. ఆవుల విలువ సుమారు రూ. 1,50,000 ఉంటుందని తనను ప్రభుత్వం తరుపున ఆదుకోవాలని స్థానిక ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్యను, కలెక్టర్‌ను రైతు విన్నవించుకున్నాడు.

## బంద్ విజయవంతం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్త కళాశాలల బంద్ నేపథ్యంలో సూర్యాపేట జిల్లాలో బంద్ విజయవంతమైంది. జిల్లా కేంద్రంలో కళాశాలల బంద్ నిర్వహించిన అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ మాట్లాడుతూ విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. పులుసు శ్రవణ్, శివ, సాయి, పొగాకు ప్రవీణ్, కడియం భరత్, షేక్ ఫరూక్, నాని, స్టాలిన్ పాల్గొన్నారు.




# ఎంత సేవ చేసినా ఊరి రుణం తీర్చుకోలేను

**ప్రజాపక్షం/ రామన్నపేట:** ఎంత సేవ చేసినా జన్మనిచ్చిన ఊరి రుణం తీర్చుకోలేమని మునిపంపుల ఉచిత కంటిపొర చికిత్స శిబిరం నిర్వాహకులు దేవిరెడ్డి వీరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం గ్రామంలో మాజీ సర్పంచ్ దేవిరెడ్డి రాంరెడ్డి జ్ఞాపకార్ధంగా భగత్ సింగ విజ్ఞాన కేంద్రంలో శంకర నేత్రాలయ చెన్నై డాక్టర్లచే నిర్వహించిన ఉచిత కంటి పొర చికిత్స శిబిరం ముగింపు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ శిబిరంలో మొత్తం 2560 మంది ఓపీ నమోదు చేసుకోగా 2119 మందికి ఉచిత కంటి అద్దాలను పంపిణి చేశామని, 122 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించామన్నారు. గ్రామంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడ్తామన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ తొలుపునూరి చంద్రశేఖర్, మాజీ సర్పంఛ్ దేవిరెడ్డి సావిత్రమ్మ, దేవిరెడ్డి పద్మ, బొడ్డు పల్లి వెంకటేశం, గాదె శోభారాణి, భానుప్రకాశ్, మన్నెం పద్మారెడ్డి, తాళ్లపల్లి జితేందర్, కట్టా యాదయ్య, గంటెపాక శివకుమార్, ఉయ్యాల నర్సింహా, ఉడతల శ్రీనివాస్, తొలుపునూరి శ్రీనివాస్, గాదె కృష్ణ, బూడిద భిక్షం, చింత గిరిబాబు, తుర్కపల్లి నరేష్, యాదాసు అరుణ్, అజయ్, బత్తిని సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# ఆడ పిల్లల పట్ల చిన్నచూపు తగదు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కుటుంబంలో మగ పిల్లలు ఆడ పిల్లలతో సమానం అని, ఆడ పిల్లలను చిన్నచూపు చూడకూడదని కొండమల్లేపల్లి సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంజుల గర్భిణి, బాలింతలకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని మూడవ అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గర్భిణి, బాలింతలకు పిల్లలను దత్తత తీసుకునే కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జన్మించిన ఆడ పిల్లయిన, మగ పిల్లయిన కుటుంబంలో సంతానం ఎక్కువయిందని ఆడ పిల్లలను తక్కువ చేసి చూడకూడదని అన్నారు. పిల్లలను అమ్ముకోవడం చట్టరిత్యా నేరం అని అన్నారు. ఇప్పుడు పిల్లలను దత్తత తీసుకునే అవకాశం ప్రభుత్వమే చట్టబద్దంగా కల్పించిందని సూచించారు. చట్టవిరుద్దంగా పిల్లలను దత్తత ఇవ్వడం, పెంచుకోవడం నేరం అని చెప్పారు. చట్ట విరుద్దంగా చేస్తే 3 నుండి 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మాణిక్యమ్మ, శోభ, జ్యోతి, భాగ్యమ్మ, బుచ్చమ్మ, వెంకటమ్మ, ఆయాలు నారమ్మ, హసినా, గర్భిణిలు, బాలింతలు పాల్గొన్నారు.

# కోసిన ధాన్యం మొలకత్తకుండా చూసుకోవాలి

**ప్రజాపక్షం/హాలియా:** వర్షాలకు ముందు కోసిన వరి పంట గింజలు మొలకెత్తకుండా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏడిఏ సరిత రైతులకు సూచించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించడంలో భాగంగా గురువారం ఇబ్రహీంపేట గ్రామ పరిధిలోని పంటలను ఆమె పరిశీలించారు. ఇప్పటికే కోసిన వరి మరింత దెబ్బ తినకుండా ఉండేందుకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గింజ బరువుకు కిందపడిన వారిని నీరు మొత్తం పోయాక ఒక కట్టలుగా కట్టాలని చెప్పారు. నీటిలో పడిన ధాన్యం గింజలు మొలకెత్తకుండా ఉండేందుకు ఉప్పుతో పిచికారి చేయాలని తెలిపారు. పత్తి పంటను కూడా ప్రస్తుత తరుణంలో తీయకుండా ఉండడం వలన కొంత నష్టం నివారించవచ్చని ఆయన రైతులకు సూచనలు చేశారు. అయితే ఈ వర్షాలకు పంటలు నేల మట్టమైన రైతులు తమకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా చూడాలని రైతులు ఆమెను కోరారు.



## నవంబర్1న టిజెఎస్ బిసి సదస్సు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : తెలంగాణ జన సమితి నవంబర్ 1న శనివారం హైదరాబాదులోని ప్రెస్ క్లబ్ బషీర్బాగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పన్నాల గోపాల్ రెడ్డి, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్‌లు తెలిపారు. పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధిస్తే పాలనలో ,విద్య, ఉద్యోగాలతో పాటు ఆర్థిక, సామాజిక సమానత్వాన్ని అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆశించాము కానీ గత పది సంవత్సరముల పాలనలో ఉన్న బిఆర్ఎస్ ఆ వైపు అడుగులు వేయక పోగా స్థానిక సంస్థల్లో ఉన్న బీసీ రిజర్వేషన్లను మరింత తగ్గించిందన్నారు. ఉద్యమ కాలంలో ప్రొఫసర్ జయశంకర్ సార్ చెప్పినట్లు భౌతిక తెలంగాణను సాధిస్తాం కానీ సామాజిక తెలంగాణను సాధించుటకు స్వరాష్ట్రలో రెట్టింపు ఉద్యమము చేయవలసి ఉంటుందనికి అన్నారు. అందులో భాగంగానే సామాజిక తెలంగాణ నిర్మాణంలో బీసీ రిజర్వేషన్లు ఒక కీలక అడుగు. ఈ నేపథ్యంలో ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి, జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫసర్ మురళి మనోహర్, ప్రొఫసర్ కోదండరాం పాల్గొంటారు. రాజ్యాంగ ప్రక్రియ ద్వారానే రిజర్వేషన్లు పెంపు సాధ్యమని విశ్వసించే అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు ఐక్యంగా కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు ఈ సదస్సులో పాల్గొని ఉద్యమాన్ని బలపరచవలసిందిగా కోరారు.





## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**ప్రజాపక్షం/మోత్కూర్** : అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం మోత్కూరు మార్కెట్ యార్డులో ముంత తుఫాన్ వర్షాల వల్ల నష్టపోయిన పంటను పరిశీలించారు. ఈ తుఫాను వలన అనేక మంది రైతులు ఆరుగాలం పండించిన పంట తడిసి ముద్దయి చేతికి రాకుండా పోయిందని మార్కెట్ వాళ్లు సమయానికి మేచర్ వేయకుండా అలసత్వం చేసి అటు ధాన్యం కొనుగోలు చేయకుండా దళారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందించాలని సిపిఐ మండల కార్యదర్శి అనేపు వెంకట్, మండల సహాయ కార్యదర్శి పులకరం మల్లేష్, మోత్కూరు పట్టణ కార్యదర్శి బోయిన ఉప్పలయ్య, గొలుసుల యాదగిరి, తాడూరు లక్ష్మీ నరసయ్య, నిల్గొండ అశోక్, బుర్ర నరసింహ పాల్గొన్నారు.

## ఐక్యత పరుగు విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : దేశ ఐక్యత కోసం రన్ ఫర్ యూనిటి కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఎస్‌పి కె నరసింహ కోరారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి అక్టోబర్ 31న నిర్వహిస్తున్న జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం 7 గంటలకు ఎస్‌వి ఇంజనీరింగ్ కళాశాల చౌరస్తా నుండి మిని ట్యాంక్ బండ్ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించే రన్ ఫర్ యూనిటి కార్యక్రమంలో పౌరులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా సర్ధార్ వల్లభాయ్ పటేల్ సేవలను స్మరించుకోవడంతోపాటు దేశీయ ఐక్యతకు అంకితభావాన్ని వ్యక్తపరిచే అవకాశం కలుగుతుందన్నారు.

## జూనియర్ కళాశాల సమస్యలపై వినతి

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్న కొన్ని కోర్స్ లకు భోధన సిబ్బంది లేక విద్యార్థులు విద్యకు దూరమౌతున్న నేపథ్యంలో సమస్యల ను పరిష్కరించాలంటూ ఏబివిపి నార్కట్ పల్లి నగర శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కి గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. నార్కట్ పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గల ఎంఎల్‌టీ, ఎంపిఎచ్‌డబ్ల్యు గ్రూపులకు భోధన సిబ్బంది లేక విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని, మరికొద్ది నెలలలో పరీక్షలు దగ్గరికి వస్తున్న నేపథ్యంలో సిలబస్ వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి నగర కార్యదర్శి పాలకూరి శివ, సోషల్ మీడియా ఇంచార్జి సిలివేరు శివ, అవిరేణి కార్తీక్,మహేష్,శివ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని సిరిపురం, ఎల్లంకి గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 ప్రత్యేక శీతాకాల శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు అధికారిక విద్య లేదా సాధారణ ఉపాదిలో లేని యువత పై సర్వే నిర్వహించి వీదులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు మిర్యాల అనిత, తాటిశెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్ధులు శ్రమదానాలు చేయలడం ద్వారా తమ తల్లిదండ్రులు చేసే శ్రమ, బాదలు అర్ధం చేసుకోని విద్యార్థులు మంచిగా చదువుకోని ఉన్నత స్తానాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆంజనేయులు, నరేష్ తదితరులు ఉన్నారు.



## ఫలితాలు విడుదల

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని పీజీ విద్యార్థులకు ఆగస్టులో నిర్వహించిన బ్యాక్లాగ్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు సిఓఈ డాక్టర్ ఉపేందర్ రెడ్డి తెలిపారు.మొదటి సెమిస్టర్ లో 52.34శాతం,రెండవ సెమిస్టర్‌లో41.74 శాతం, మూడవ సెమిస్టర్‌లో 35మూడవ సెమిస్టర్ లో 37.50శాతం,మొదటి సెమిస్టర్‌లో54.27శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. పూర్తి వివరాలను ఎంజియు వెబ్సైట్లో పొందుపరిచినట్లు తెలిపారు.

## రైతులను ఆదుకోవాలి

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం మొంథా తుఫాను కారణంగా పత్తి, వరి, వివిధ రకాల పంటలను నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని, ఆదే విధంగా వరదల వలన పశువులు, గొర్రెలను మరణించడంతో మూగ జీవాలను కొల్పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం అందించాలని ఎంఆర్‌పిఎస్‌టిఎస్ చందంపేట మండల అధ్యక్షులు సైదులు మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## చట్టప్రకారం శిక్షించాలి

**ప్రజాపక్షం/గుండాల;** గొర్రెల దొంగలను పట్టుకొని చట్టప్రకారం శిక్షించాలని జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు మద్దెపురం రాజు భువనగిరి ఎస్ఐ మిర్యాల అనిల్‌కు మార్‌ను కోరారు. గురువారం మండల పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భువనగిరి మండలం వడపర్తి గ్రామంలో మేడబోయిన బాలయ్యకు చెందిన సుమారు 100 గొర్రెలను మంగళవారం రాత్రి సమయంలో సుమారు నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు మందలోకి చొరబడి గొర్రెలను దొంగలించారని తక్షణమే గొర్రెలను దొంగిలించిన దొంగలను పట్టుకొని చట్టప్రకారం శిక్షించాలని ఆయన కోరారు.

## బిజెపి యూనిటీ మార్చ్




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :**దేశాన్ని ఏకం చేయడంలో భారత మాజీ ఉ ప ప్రధాని, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ఎనలేనిదని బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి అన్నారు.గురువారం పట్టణంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత మాజీ ఉ ప ప్రధాని, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా శుక్రవారం బిజెపి జిల్లా కార్యాలయం నుండి గడియారం సెంటర్ వరకు యూనిటీ మార్చ్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు పోతేపాక లింగస్వామి,కంచర్ల విద్యా సాగర్ రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు పకీరు మోహన్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు మిర్యాల వెంకన్న పాల్గొన్నారు.

# రైతుకే ఈ కష్టం... చేకూరేనా ప్రతిఫలం!



**ప్రజాపక్షం/హాలియా:** భూతల్లిని నమ్ముకొని ఎన్నో వ్యయప్రాయసల కోర్చి లాభమైన, నష్టమెంతొచ్చినా ఇవేవీ పట్టించుకోని రైతు యధావిధిగా ఆ భూమాత పైనే భారమేసి పంట సాగు చేస్తున్నాడు. గత రెండేళ్లుగా సాగుచేసిన నాలుగు సీజన్లు రైతు అన్ని విధాలుగా నష్టపోయినా తనకు ప్రత్యామ్నాయమేదీ లేకపోవడంతో తిరిగి హలాన్నే పట్టుకుంటున్నాడు. గిట్టుబాటు ధర రాకున్నా, ఎన్ని తుఫాన్లు వచ్చినా, ఎంత నష్టం మొచ్చినా తనకు తెలిసిన దల్ల తిరిగి సాగు ఒడిలోకి వెళ్లడమే. గత రెండేళ్లుగా వరి సాగు చేస్తున్న రైతులు నష్టపోతున్నా ఇతర ప్రత్యామ్నాయ పంటలు ఏవి సాగుచేసే అవకాశం లేక వరి సాగు పైనే ఆధారపడుతున్నాడు. గత డిసెంబర్లో పడ్డ చేతికి వచ్చినాక ఇదే తుఫాను రైతును అన్ని విధాలుగా నష్టపరిచింది. అనంతరం ఈ ఏడాది రబీ సీజన్లో కూడా అకాల వర్షాల దాటికి రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొని గిట్టుబాటు ధర రాకున్నా ధాన్యాన్ని అమ్ముకున్నాడు. తిరిగి 2025 ఖరీఫ్ సీజన్లో కూడా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో చేతికి వచ్చిన పంట వర్షార్పణమయింది. ఇలా నాలుగు సీజన్లుగా రైతులు నష్టపోతున్నా వారికి ఎటువంటి పరిహారం రాకపోయినా విధిలేక తిరిగి భూమాతనే నమ్ముకొని సాగు ఒడిలోకి పోతున్నాడు. మొంథా తుఫాను దాటికి పత్తి, వరి పంట పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న పంటలను పరిశీలించి ఏమైనా నష్టం జరిగింది... రైతులు ఎక్కడ ఇబ్బంది పడుతున్నారు... అనే అంశాలను పరిశీలించడంలో అధికార వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యం ఇస్తుంది. రైతుల గోడు ఆలకించి ఈ తుఫాను దాటికి దెబ్బతిన్న పంటల వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తీవ్రంగా నష్టపోయిన రైతులకు కనీసం ప్రభుత్వం నుంచి కొంతైనా పరిహారం అందేలా అధికారులు తక్షణం స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# తడిసిన ధాన్యం ఉంటే వెంటనే నివేదిక

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులకు ఆదేశం



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** భారీ వర్ష ప్రభావిత ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా తడిసిన ధాన్యం ఉంటే వెంటనే నివేధిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ విసి ఛాంబర్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. మొంథా తుఫాన్ వల్ల జిల్లాలో అధిక వర్షాలు కురుస్తాయని అధికారులను, రైతులను అప్రమత్తం చేయడం వల్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యపు రాశులపై టార్పాలిన్ పట్టాలు కప్పటం వల్ల ఎక్కువగా ధాన్యం తడవలేదని అడుగు భాగాన గాని, చివరి అంచుల్లో గాని తడిస్తే వెంటనే మిల్లులకి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్‌లు నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఒక ప్రత్యేక అధికారిని ఇంచార్జిగా నియమించాలని అవసరం ఉన్న చోట ధాన్యాన్ని దగ్గరలోని ఫంక్షన్ హాల్‌లో నిలువ చేసుకోవాలని, ప్రతి రోజు సాయంత్రం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యంపై నివేదిక తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు. తడిసిన ధాన్యంపై అలాగే ఎక్కడైనా ధాన్యం కొట్టుకు పోయిన వెంటనే తమకు తెలియజేయాలన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో 24 గంటల పాటు 6281492368 నంబర్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనైనదని ఎవరికైనా ధాన్యం కొనుగోలు, వర్షం వల్ల ఏదైనా సమస్య ఉంటే వెంటనే ఫిర్యాదు చేస్తే తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎస్‌పి కె నరసింహ మాట్లాడుతూ మూసీ పరివాహక ప్రాంతాల్లో ఎవరు ప్రాణాలకు ముప్పు కలవకుండా అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని లోతట్టు ప్రాంతాల్లో, కాలువలు, బ్రిడ్జిలు వద్ద పై నుండి నీరు ప్రవహిస్తే రాకపోకలను ఆపేసి మరమ్మత్తులు చేపించిన తర్వాత రవాణాకు అవకాశం కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ కె సీతారామారావు మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శి, గ్రామ పాలనాధికారి అలాగే సిసిలలో ఒక్కరిని ప్రతి కొనుగోలు కేంద్రానికి ఇంచార్జిగా నియమించి వారిని ఆ కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని చేపట్టే విధంగా చూడాలని తహశీల్దార్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్‌పి సిఈఓ వివి అప్పారావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డిపిఓ యాదగిరి, ఆర్‌అండ్‌బి ఈఈ సీతారామయ్య, పంచాయితీ రాజ్ ఈఈలు వెంకటయ్య, మాదవి, ఇరిగేషన్ ఎస్సీ శివ ధర్మ, డిఎస్ఓ మోహన్‌బాబు, డిఎం రాము, డిసిఓ పద్మ, రవాణా అధికారి జయప్రకాష్ రెడ్డి, అగ్నిమాపక అధికారి కృష్ణారెడ్డి, డిఎంహెచ్ఓ చంద్రశేఖర్, సిపిఓ కిషన్, మిషన్ భగీరథ ఈఈ అరుణాకర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ హనుమంత రెడ్డి ఉన్నారు.




## కార్మిక హక్కుల కోసం ఏఐటియుసి పోరాటం

**ప్రజాపక్షం/ఆలేరు :** ఏఐటియుసి హమాలి కార్మికుల సంఘం వ్యవస్థాపక దినోత్సవం 106 సంవత్సరాలు అయినందున ఏఐటిసి జెండాను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ సివిల్ సప్లై గోదాం దగ్గర ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐటిసి హమలు కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు అనేక త్యాగాలు నడిపిన ఘనత ఏఐటీసికే ఉందని ఈ సందర్భంగా పార్లమెంటులో సమగ్రమైన చట్టాలను అమలు చేయాలని కార్మికులను ఆదుకోవాలని అనేక పోరాటాలు నడిపిన చరిత్ర కార్మికులకే ఉందని అన్నాడు. ఈనాడు కేంద్రంలో బిజెపి చేస్తున్న విధానాన్ని తిప్పి కొట్టడానికి నరేంద్ర మోడీ పాలనను వ్యతిరేకిస్తూ కార్మికులకు రావలసిన హక్కులను పోరాడి తెచ్చుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి అధ్యక్షులు పల్లె శీను, సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, బొడ్డు ఆంజనేయులు, ఉప్పలయ్య, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి, వరి పంటల పరిశీలన



**ప్రజాపక్షం/మునుగోడు:** మొంథా తుఫాన్ కారణంగా నీట మునిగిన పత్తి నెలకు వరిగిన వరి పంటలను మండలంలోని సింగారం గ్రామంలో గురువారం వ్యవసాయ సహాయ సంచాలకులు,వేణుగోపాల్,మండల వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ నష్టం వాటిల్లిన వరి, పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతము వర్షానికి గురై వరి పంట కోతకు సిద్ధంగా ఉండి కింద పడిపోయినట్లయితే గింజలు మొలకలు రాకుండా ఉండేందుకు లీటర్ నీటికి 50 గ్రాముల ఉప్పును కలిపి పిచికారి చేసుకున్నట్లయితే వరి గింజలు మొలకలు రాకుండా రంగు మారకుండా కాపాడుకోవచ్చు అని తెలియజేశారు. పత్తి పంట రెండు మూడు రోజులు ఎండ గాలులు వీచిన తర్వాత పంటను తీసుకోవాలి అని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు పోసుకున్న కుప్పలను తడవకుండా టార్పాలిన్ పట్టాలతో జాగ్రత్తగా కాపాడుకోవాలని రైతులకు తెలియజేశారు. రైతులు కుంభం దయాకర్ రెడ్డి,రావుల మల్లేష్,వెంకట్ రెడ్డి,సోమగోని రామస్వామి,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని సిరిపురం గ్రామానకిఇ చెందిన టీటీడీపీ రాష్ట్ర నాయకుడు, మాజీ సర్పంచ్ రాపోలు నరసింహ నిర్మల దంపతుల కుమారుడు విక్రమ్, సౌమ్యల వివాహానికి మనుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, భువనగిరి మాజీ ఎమ్మెల్యే ఉమామాధవ రెడ్డి, భువనగిరి జడ్పీ ఛైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డిలు గురువారం విచ్చేసి నూతన వరులను ఆశీర్వదించారు. వారి వెంట మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి సిరిపురం చేనేత సహకార సంఘం అధ్యక్షుడు అప్పం రామేశ్వరం, మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీ నర్సు, నాయకులు బడుగు రమేష్, పున్నా వెంకటేశం, రాపోలు లతాప్రభాకర్, కట్టా దశరథరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు సమన్వయంతో పనిచేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మొంథా తుఫాన్ ఎఫెక్ట్ నివారణ కోసం అందరు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడలో మొంథా తుఫాన్ దాటికి దెబ్బతిన్న రోడ్లను ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు గుర్తించి వాటికి మరమ్మతులు చేయాలని, రైతులు తమ ధాన్యాన్ని తీసుకెళ్లే సమయంలో ఇబ్బందులు పడకుండా గుంతలు పడ్డ రోడ్లను గుర్తించి వాటికి మరమ్మతులు చేపట్టాలన్నారు. అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని అధికారులు రైతులకు అండగా నిలవాలని సూచించారు. పంట వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా ప్రతి గ్రామానికి వెళ్లి దెబ్బతిన్న పంట పొలాలను సర్వే చేసి నష్టాన్ని అంచనా వేసి నివేదికలు అందించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మిల్లర్లు సైతం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలన్నారు. మిల్లుల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. తెగిపోయిన విద్యుత్ వైర్లు, విరిగిపడిన విద్యుత్ స్తంబాలకు మరమ్మతులు చేపట్టిన విద్యుత్ సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేయడం జరుగుతందని అందులో అధికారులు గుర్తించిన సమస్యలను, చేపట్టిన చర్యలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలన్నారు. డీఎస్పీ రాజశేఖర్‌రాజు, రెవెన్యూ, పోలీసు, వయవసాయ, మున్సిపాలిటి, ఆర్ అండ్‌బీ, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సాగర్‌లో అస్తవ్యస్తంగా డ్రైనేజీ

## వీధుల్లోనుండి ఇళ్లలోకి చేరుతున్న మురుగు నీరు..రోగాల బారిన పడుతున్న ప్రజలు

## ఏళ్లుగా వేధిస్తోన్న సమస్య..ప్రతిపాదనలకే పరిమితమైన డ్రైనేజీ నిర్మాణం



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్లో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.పల్లపు ప్రాంతాల్లోకి వర్షపు నీరు చేరుతున్నాఅధికారులు కన్నెత్తి చూడడం లేదు.కాలువల్లో కనీసం పూడిక తీసే ప్రయత్నం చేయలేదు.నందికొండ మునిసిపాలిటీలోని స్థానిక హిల్ కాలనీ పైలాన్ కాలనీ లో బుధవారం కురిసినభారీ వర్షం దాటికి డ్రైనేజీ ఉప్పొంగి డ్రైనేజీ నీళ్లు ఇళ్లల్లోకి ప్రవేశించి ప్రజలు ఇబ్బందులకు లోనవుతున్నారు.దీనితో దోమల అధికంగా వ్యాప్తి చెంది ఇళ్లలోని ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.ఈ విషయమై మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న వారు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలువాపోతున్నారు..ముఖ్యంగా ఇక్కడ సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్నీ వార్డుల్లో కాలువలు అధ్వానంగా ఉండి వరదకు చెత్త కొట్టుకొని రావడంతో స్థానిక హిల్ కాలనీ పైలాన్ కాలనీ లో బుధవారం కురిసినభారీ వర్షం దాటికి డ్రైనేజీ ఉప్పొంగి డ్రైనేజీ నీళ్లు ఇళ్లల్లోకి ప్రవేశించి ప్రజలు ఇబ్బందులకు లోనవుతున్నారు.దీనితో దోమల అధికంగా వ్యాప్తి చెంది ఇళ్లలోని ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.ఈ విషయమై మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న వారు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలువాపోతున్నారు. ముఖ్యంగా ఇక్కడ సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్నీ వార్డుల్లో కాలువలు అధ్వానంగా ఉండి వరదకు చెత్త కొట్టుకొని రావడంతో మురుగునీటితో పాటు వర్షపు నీరు వీధుల్లో నిలిచిపోతుంది. భూగర్భ డ్రైనేజీ నిర్మాణం ప్రతిపాదనలకే పరిమితం కావడం ఏ వీధి చూసినా కాలువలు అస్తవ్యస్తంగా ఉండటంతో చినుకుపడితే ఎక్కడికక్కడే మురుగు, వర్షపు నీరు నిలిచిపోతుందని. కాలువల్లో పూడిక తొలగించకపో వడమే ఈ పరిస్థితికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు వీధులతో పాటు ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న కాలువల్లో తూతూ మంత్రంగా పూడికలు తొలగించి వదిలేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# ముంపునకు గురైన ఎస్టీ గురుకుల పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/దేవరకొండ;** మొంథా తుఫాను కారణంగా దేవరకొండ మండలం కొమ్మేపల్లి గ్రామంలోని గిరిజన బాలుర గురుకుల పాఠశాల ముంపుకి గురికావడంతో అక్కడ విద్యార్థులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్‌లు అధికారులను, పోలీసులను అప్రమత్తం చేసి విద్యార్థులను సురక్షిత ప్రాంతానికి తరలించారు. కాగా గురువారం దేవరకొండ ఎంఎల్ఏ బాలునాయక్ పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికి సంబంధిత శాఖల అధికారులతో కలిసి పాఠశాలను సందర్శించారు. తరగతి గదులు, హాస్టల్ గదులు, వంటశాల, పాఠశాల పరిసరాలను పర్యవేక్షించారు. వర్షపు నీరు తరగతి గదుల్లోకి చేరడం వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా గమనించి, తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ తుఫాను వల్ల అనేక గ్రామాలు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నాయని, విద్యార్థులు చదువుకునే పాఠశాలలు ఇలాంటి పరిస్థితుల్లో సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, కొమ్మేపల్లి గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో నీరు నిల్వ ఉండటం, గదులు దెబ్బతినడం వంటి అంశాలు నిర్లక్ష్యం చేయరాదని అధికారులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, విద్యా ప్రమాణాలు కాపాడడం ప్రభుత్వ బాధ్యతని ఆయన అన్నారు. బిసి బాలుర గురుకుల పాఠశాలలో ఆశ్రయం పొందుతున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు తక్షణం కల్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశాలు జారీ చేశారు. తరగతులు నిలిచిపోకుండా విద్యార్థుల సిలబస్ సమయానికి పూర్తయ్యేలా ప్రత్యేక బోధన ప్రణాళిక రూపొందించాలని కోరారు. ఈ పర్యటనలో దేవరకొండ మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, వెంకటయ్యగౌడ్, ఆర్డీవో రమణారెడ్డి, ఎంపిడివో డానియల్, తహశీల్దార్ మధుసూదన్, విద్యాశాఖ అధికారి మాతృనాయక్, నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

**అధికారులతో ఎంఎల్ఏ బాలునాయక్ సమీక్షా**

గురువారం రాజస్వ మండలాధికారి కార్యాలయంలో దేవరకొండ మొంథా తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాల వలన కలిగిన నష్టం, ప్రజలు పడ్డ ఇబ్బందులపై ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

# కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**ప్రజాపక్షం/కల్లూరుః** కొనుగోలు కేంద్రాలలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి రైతులను, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలను కోరారు. మిల్లర్లు రైతులు నష్టపోకుండా ఉండేందుకు డ్రైయర్ లను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కల్లూరులోని మార్కెట్ కమిటీ ఆవరణలో గురువారం ఆయన ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ రైతులు హార్వెస్టర్లు కోత కోసే సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించేటట్లు చూడాలని తెలిపారు. హార్వెస్టర్లు పద్ధతి ప్రకారం కోస్తే రైతుకు న్యాయం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగులు, కాంటాలు బ్లాక్ బోర్డులు రికార్డులు తప్పనిసరిగా ఉండాలని కొనుగోలు కేంద్రంలో పరికరాలను అన్నిటిని వాడుకోవాలని జిల్లాలో ఇప్పటికే 56 లక్షల గన్ని బ్యాగులు సిద్ధంగా ఉన్నాయని, కొనుగోలు కేంద్రాల నుంచి ప్రతిరోజూ గ్రామపంచాయతీ అధికారులు సమాచారాన్ని తహశీల్దార్ కి ఎప్పటికప్పుడు అందించాలని ప్రతి గింజను రైతులు వద్ద నుంచి కొనుగోలు చేస్తామని అన్నారు. ఏ గ్రామంలో ధాన్యం ఆ గ్రామంలోని కొనుగోలు కేంద్రాల వారు కొనుగోలు చేయాలని తెలిపారు. ఇబ్బందులు ఉంటే 1077 కు టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, మార్కెటింగ్ జిల్లా అధికారి ఎంఏ ఆలీం, మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి, వ్యవసాయ శాఖ అధికారిని రూప తహశీల్దార్ సాంబశివుడు, పసుమర్తి చంద్రరావు, సివిల్ సప్లై డిటి నరేష్, మార్కెట్ కమిటీ కార్యదర్శి సత్యనారాయణ, సూపర్వైజర్ జగదీష్ లతోపాటు రైతులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందులు పెట్టకుండా ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి : కలెక్టర్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఐకేపీ కేంద్రాల నుంచి వచ్చే రైతుల ధాన్యానికి ఎలాంటి జాప్యం లేకుండా మిల్లర్లు ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం రాత్రి మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలోని రామకృష్ణ రైస్ మిల్లును ఆమె పరిశీలించి మిల్లర్లతో మాట్లాడారు. ఐకేపీ కేంద్రాల్లోని ధాన్యం లారీల ద్వారా వస్తున్నందున మిల్లర్లు ఇబ్బందులు పెట్టకుండా దిగుమతి చేసుకోవాలన్నారు. నల్లగొండ జిల్లాలో ఇప్పటివరకు 1.75లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం 290 కొనుగోలు కేంద్రాలకు వచ్చిందన్నారు. సీఎంఆర్ ధాన్యాన్ని స్టోరేజీ చేస్తున్న విధానాన్ని ఆమె పరిశీలించారు. మిల్లుల్లో ధాన్యం స్టోరేజీ విధానాన్ని, డ్రై చేసే విధానాన్ని మిల్లర్లను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రామకృష్ణ మిల్లులో 11వేల బస్తాలను స్టోరేజీ చేస్తున్న విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ శ్రీనివాస్, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అధ్యక్షుడుఅధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణచౌదరి, ఉపాధ్యక్షుడు జి.రామశేఖర్, కార్యదర్శి పొలిశెట్టి ధనుంజయ, కోశాధికారి గందె రాము, తహసీల్దార్ సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణరావుకు నివాళులు

**ప్రజాపక్షం/డిండి;** మాజీ మంత్రి, బిఆర్ఎస్ నాయకులు ఎంఎల్ఏ హరీష్‌రావు తండ్రి సత్యనారాయణరావు మృతి పట్ల సంతాపం తెలుపుతూ గురువారం హరీష్‌రావు నివాసంలో కీర్తిశేషులు సత్యనారాయణరావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో బిఆర్ఎస్ డిండి మండల నాయకులు, మాజీ ఎంపిటిసి ఉప్పుగంటి ప్రశాంత్‌రావు, ప్రవీన్, కర్ణాకర్, అనిల్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# మెనూ సక్రమంగా అమలు చేయాలి

**ప్రజాపక్షం/దేవరకొండ;** ఎస్సీ, ఎస్టీ, బిసి హాస్టళ్ళలలో విద్యార్థులకు మెనూ సక్రమంగా అమలు చేయాలని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని బిసి హాస్టల్‌ను బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టళ్లలో మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అధ్వానంగా ప్రభుత్వ హాస్టళ్లు మారుతున్నాయని, కేసీఆర్ ప్రభుత్వంలో వెలుగొందిన ప్రభుత్వ హాస్టళ్లు నేడు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మసకబారుతున్నాయని అన్నారు. తక్షణమే కాస్మొటిక్, మెస్ చార్జీలు ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు లక్ష్మ ణ్, ప్రశాంత్, అనిల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారాలకు మంత్రి పదవి కేటాయించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో బంజారాలకు ప్రాతినిధ్యం లేకపోవడం బాధాకరమని, మంత్రివర్గ విస్తరణలో బంజారాలకు మంత్రి పదవి కేటాయించాలని బంజారా రాష్ట్ర నాయకులు మాలోతు దశరద్‌నాయక్, సీతారాంనాయక్, మాతృనాయక్, మాన్యనాయక్‌లు కోరారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బంజారాలు పది శాతం ఉన్నప్పటికీ మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బంజారా ప్రజాప్రతినిధులైన బాలునాయక్, శంకర్‌నాయక్, రాంచందర్‌నాయక్‌లలో ఒకరికి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. సమావేశంలో నానినాయక్, లాలునాయక్, ఉషానాయక్, జానునాయక్, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణరావుకు నివాళులు



ప్రజాపక్షం/డిండి; మాజీ మంత్రి, బిఆర్ఎస్ నాయకులు ఎంఎల్ఏ హరీష్‌రావు తండ్రి సత్యనారాయణరావు మృతి పట్ల సంతాపం తెలుపుతూ గురువారం హరీష్‌రావు నివాసంలో కీర్తిశేషులు సత్యనారాయణరావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో బిఆర్ఎస్ డిండి మండల నాయకులు, మాజీ ఎంపిటిసి ఉప్పుగంటి ప్రశాంత్‌రావు, ప్రవీన్, కర్ణాకర్, అనిల్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# సహాయక చర్యల్లో ఆపద మిత్రలు కీలక పాత్ర : కలెక్టర్

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మొంథా తుఫాన్ సహాయక చర్యల్లో ఆపద మిత్రలు కీలక పాత్ర పోషించారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. విపత్కర సమయంలో ప్రజలను అప్రమత్తం చేసి సహాయక చర్యల్లో చురుగ్గా పాల్గొనేందుకు ప్రతి మండలానికి కొంత మంది ఆపద మిత్రలను ఎంపిక చేసి వారికి అవసరమైన శిక్షణను గతంలో అందించామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 300 మంది యువతను ఆపద మిత్రలుగా ఎంపిక చేసి శిక్షణనిచ్చామన్నారు. ఖమ్మం జిల్లా మున్నేరు పరివాహక ప్రాంతంలో గల లోతట్టు ప్రాంతాలైన సారధినగర్, బొక్కలగడ్డ, ఆగ్రహారం కాలనీ, వెంకటేశ్వర నగర్, పద్మావతి కాలనీలలో మొంథా తుఫాన్ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న ఆపద మిత్రలు బుధ, గురువారాల్లో మున్నేరు లోతట్టు ప్రాంత ప్రజలను చైతన్యపరుస్తూ పునరావాస కేంద్రాలకు తరలించడంలో పూర్తిగా సహాయ




సహకరాలను అందించారన్నారు. ప్రజలకు తుఫాన్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ జిల్లా అధికారులతో కలిసి ఆపద మిత్రలు సహాయక చర్యల్లో చురుగ్గా పాల్గొన్నట్లు కలెక్టర్ తెలిపారు.

# రైతులు పంటల పరిరక్షణ, సమీకృత వ్యవసాయంపై దృష్టి సారించాలి

**- తుపానుకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కలెక్టర్**



**ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం :** రైతులు పంటల పరిరక్షణ, సమీకృత వ్యవసాయంపై దృష్టి సారించి నష్టాలను తగ్గించుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం రువారం మండల పరిధిలోని తంగిళ్ల తండాలో తుపాను ప్రభావంతో దెబ్బతిన్న వరి, పత్తి, ఇతర పంటలను స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా రైతు గాంధీకి చెందిన వరి పొలాన్ని సందర్శించి సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పొలంలో నీరు అధికంగా నిల్వ ఉండటం వల్ల పంట మరింత నష్టాన్నికి గురయ్యే అవకాశం ఉందని,వెంటనే నీటిని తొలగింమచాలని, వరి కొతను త్వరితగతిన చేపట్టాలన్నారు. పంటనష్టాన్ని తగ్గించుకోవడమే కాకుండా రైతుల ఆర్థిక స్థితి దెబ్బతినకుండా చూడటం అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. పత్తి పంట పూర్తయిన వెంటనే రైతులు మునగ పంటపై దృష్టి సారించాలని, జిల్లాలో చాలా మంది రైతులు మునగసాగు ద్వారా అధిక లాభాలు ఆర్జిస్తున్నారని అన్నారు. వరి సాగు చేస్తున్న రైతులు, నీటి సౌలభ్యం ఉన్న రైతులు సగం భూమిలో ఆయిల్ పామ్ సాగు చేయాలని, తద్వారా దీర్ఘ కాలిక లాభాలు పొందవచ్చన్నారు. అనంతరం కలెక్టర్ సమీకృతవ్యవసాయాన్ని రైతులకు వివరించారు. వ్యవసాయం పట్ల సృజనాత్మక దృష్టితో ముందుకు సాగుతూ పంటలతోపాటు కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం,గేదెలు,చేపలు పెంపకం,కూరగాయలు సాగు వంటి అనుబంద జీవనోపాదులను అభివృద్ధి చేసుకోవడం ద్వారా రైతులు ఆదాయం పొందవచ్చన్నారు. రైతు సంక్షేమ కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని, ప్రతీ రైతు సమస్యకు త్వరితగతిన పరిష్కారం కల్పించేందుకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయశాఖాధికారి బాబూరావు,ఏడిఏ లాల్ చంద్, వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ, సంబంధిత శాఖల అధికారులు, రైతులు తదితర రైతులు పాల్గొన్నారు.

# బట్టిపట్టే చదువుకు స్వస్తి

**-నెల రోజుల పాటు 'ఎవ్రీ చైల్డ్ రీడ్స్' కార్యక్రమం**
**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రతి విద్యార్థి బట్టిపట్టి చదివే విధానానికి స్వస్తి పలికి రీడింగ్ స్కిల్స్ పెరిగేలా ఉపాధ్యాయులు బోధన పద్ధతిని మెరుగుపరిచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఖమ్మం నగరంలోని ఎన్ఎస్పి రోడ్డులోని ఎన్ఎస్పి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు నిర్వ



హించే ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను తిరుగుతూ విద్యా బోధనను గమనించారు. రెండు, మూడు తరగతి గదిలో విద్యార్థులను ఎలా ఉన్నాయి రైమ్స్ అని అడిగారు. బోర్డుపై అక్షరాలను వ్రాసి వాటి యొక్క ఉచ్చారణను విద్యార్థులను అడిగి కలెక్టర్ సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమన్నారు. నెల రోజుల పాటు ప్రతి రోజు విద్యార్థి గంట సేపు చదివే సామర్థ్యంపై అభ్యాసన చేసేలా సాంకేతిక పరిజ్ఞానంతో ఒక బుక్ లెట్ తయారు చేయడం జరిగిందన్నారు. బుక్‌లెట్‌లో ఉన్న అంశాలను తూచ తప్పకుండా ఉపాధ్యాయులు ఫాలో అవుతూ పిల్లలు చదివే సామర్థ్యం పెంపొందేలా కృషి చేయాలన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ తయారు చేశామని దీనిని యుడిఐఎస్‌తో అనుసంధానం చేయడం వల్ల ఎటువంటి డాటా ఎంటీ అవసరం ఉండదని, ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో (అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు) అప్‌డేట్ మాత్రం చేయాలన్నారు. ఆంగ్ల అక్షరాలను ఫోనెటిక్ సౌండ్‌తో సహా నేర్పేలా కోర్సు డిజైన్ చేశామన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ద పెడితే ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పరిపూర్ణంగా అమలు చేయవచ్చని, నెల రోజుల తర్వాత ప్రతి విద్యార్థి కనీసం ఒక పేరాగ్రాఫ్ చదివి అర్థం చేసుకునే స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమం ప్రతి రోజు పాఠశాల సమయాల్లోనే ప్రాథమిక తరగతి విద్యార్థులకు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంవో ప్రవీణ్, హెడ్ మాస్టర్‌లు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** విద్య, వైద్యం, సామాజిక సేవా రంగాల అభివృద్ధికి కమ్మ మహాజన సంఘం ప్రాధాన్యతనిస్తుందని సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొల్లు రఘుసత్యనారాయణ, చావా రాము లు తెలిపారు. సమాజంలో ఉన్న సమస్యలను వెలుగులోకి తీసుకు రావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని వారి సేవలకు సంఘం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. గురువారం స్వర్ణ భారతి కమ్మ వారి కళ్యాణ మండపంలో జర్నలిస్టులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం చేపట్టిన సేవా కార్యక్రమాలు, విద్యార్థుల కోసం స్కాలర్‌షిప్‌లు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణం, ఆరోగ్య, రక్తదాన శిబిరాలు, నిరుపేదలకు ఆర్థిక సాయం వంటి కార్యక్రమాల గురించి వివరించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధి లక్ష్యంగా సంఘం కృషి చేస్తుందని మీడియా సహకారం మరింత పెడితే ప్రజాప్రయోజన కార్యక్రమాలను మరింత విస్తరించగలమన్నారు. పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ మీడియా, సంఘాలు పరస్పర అవగాహనతో ముందుకు సాగితే సమాజానికి మేలు చేకూరుతుందన్నారు. జర్నలిస్టులకు సంఘం మద్దతునివ్వడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్య



క్షులు కర్నాటి రమాదేవి, జాయింట్ సెక్రటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు తుమ్మలపల్లి నాగేశ్వరరావు, మేదరమెట్ల స్వరూపరాణి, డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు, మోత్కూరి సత్యనారాయణ, నల్లమల ఆనంద్, నంబూరి సత్యనారాయణ ప్రసాద్, కోలేటి నవీన్, తాళ్లూరి మురళికృష్ణ, బండి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. సమావేశ అనంతరం పాత్రికేయులతో ఆత్మీయంగా మమేకమై భవిష్యత్తు సేవా కార్యక్రమాల రూపకల్పనపై చర్చించారు. సమాజ అభివృద్ధి దిశగా మీడియా, సంఘం కలిసి ముందుకు సాగాలనే సంకల్పాన్ని నాయకులు వ్యక్తం చేశారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-పంటలను పరిశీలించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ**



**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం రఘునాథపాలెం మండల పరిధిలోని వర్షాల వల్ల నష్టపోయిన పంటలను సిపిఎం ప్రతినిధి బృందం పరిశీలించింది. ఈ సందర్బంగా రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ మాట్లాడుతూ తుఫాన్ కారణంగా జిల్లాలో మిర్చి, వరి, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. తక్షణమే అధికార యంత్రాంగం పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలన్నారు. గతేడాది మిర్చి సాగు చేసి నష్టాల పాలైన రైతులు పంట మార్పిడి చేసి ఈ ఏడాది మండలంలో పత్తి పంటను ఎక్కువగా సాగు చేశారన్నారు. అకాల వర్షాలతో పత్తి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఎకరానికి రెండు, మూడు క్వింటాళ్ల దిగుబడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. ఇప్పుడు మొంథా తుఫాన్‌తో వరి పంటకు కూడా తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. వెంటనే ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీరాంనాయక్, స్కైలాబ్‌బాబు, జిల్లా కమిటీ సభ్యులు ఎస్. నవీన్‌రెడ్డి, షేక్ మీరాసాహెబ్, ఇమామ్, నరేష్, షరీఫ్, రహీం తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రేతలు అరెస్ట్, రిమాండ్

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** చెడు స్నేహాలకు అలవాటు పడిన మైనర్ బాలుడు, కిష్టారం గ్రామానికి చెందిన సతీష్ కుమార్‌లు తాగుడు, గంజాయికి అలవాటు పడి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయిని చిన్న ప్యాకెట్లలో కొనుక్కొని గంజాయిని పీల్చుతూ, అమ్మకాలు కొనసాగిస్తూ నాటకీయంగా పోలీసులకి చిక్కారు. గురువారం సిఐ శ్రీహరి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన సతీష్ కుమార్, మైనర్ బాలుడు ఇరువురు చెడు స్నేహలతో గంజాయికి అలవాటు పడి ఆంధ్రఒరిస్సా బోర్డర్ లో గంజాయి అమ్ముతారని తెలుసుకొని ఈ నెల 25న రాత్రి ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ లోని ఆవులపాక వెళ్ళి అక్కడ గంజాయి అమ్మే భగవాన్ అనే వ్యక్తి వద్ద అరకిలో గంజాయి ని కొనుక్కొని వేంసూరు రోడ్డులోని శివార్లలో గల వైకుంట ధామం వద్దకు వెళ్ళి గంజాయిని పీల్చి, మరలా గంజాయి కొనుక్కొని రావటానికి డబ్బులకొరకు మిగిలిన గంజాయి ఎవరికైనా అమ్ముదామని ఇద్దరూ కలిసి వారివద్ద మిగిలిన గంజాయిని తీసుకొని మోటార్ సైకిల్ టాంక్ కవర్ లో పెట్టుకొని వెళుతుండగా, పోలీసులు వాహానాలు తనిఖీ చేయుచుండగా వారిని చూసి, భయముతో పారిపోబోతుండగా పోలీసులు వారిని పట్టుకిని, వారి వద్ద 100 గ్రాముల గంజాయి, ఒక మోటార్ సైకిల్ ను స్వాధీన పరచుకున్నట్లు తెలిపారు. అదే విధంగా పట్టుబడిన వారిపై ఎన్.డి.పి.సి యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి, సత్తుపల్లి కోర్టు నందు హాజరుపరచినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గంజాయి నిరోధక చట్టం లో భాగంగా ఎవరైనా వ్యక్తులు గంజాయి కొన్నా, అమ్మినా, గంజాయి పీల్చినా కానీ వారిపై పిడి కేసులను నమోదు చేస్తామని సిఐ తెలిపారు. అదే విధంగా గంజాయి సమాచారంను పోలీసు వారికి అందజేస్తే తగిన రివార్డు ఇవ్వబడుతుందని, వారి పేర్లు గొప్యంగా ఉంచబడునన్నారు.

# నీట మునిగిన పంటల పరిశీలన

**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** భారీ వర్షంతో నీట మునిగిన పంటలను మం డల వ్యవసాయ అధికారి కె. ఉమామహేశ్వరరెడ్డి పరిశీలించారు. గురువారం మండలంలో పలు గ్రామాల్లో ఏవో ఉమా మహేశ్వరరెడ్డి పర్యటించి మొంథా తుఫాన్ ప్రభావంతో నీట మునిగిన



పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల మండలంలో 300 ఎకరాల్లో వరి పంట నీట మునిగి నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు. మిగిలిన పంటలకు పాక్షికంగా నష్టం వాటిల్లినట్లు తెలిపారు. పాపటపల్లి, చిమ్మపుడి ప్రాంతాల్లో వరి పంటకు ఎక్కువగా నష్టం వాటిల్లిందన్నారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను పూర్తి స్థాయిలో గుర్తించి ఉన్నత అధికారులకు నివేదిక అందిస్తామని తెలిపారు.

# ఐహెచ్ఐపిపై సమీక్ష

**ప్రజాపక్షం/ఖమ్మం వైద్యవిభాగం:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ఛాంబర్‌లో జిల్లా ప్రోగ్రాం అధికారులతో ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ఫామ్(ఐహెచ్ఐపి)పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ బి కళావతిబాయి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కమీషనర్, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, డైరక్టర్ ఆఫ్ హెల్త్ వారి ఆదేశానుసారం జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అందుతున్న సేవలు అన్లైన్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నప్పటికీ జిల్లాలోని ప్రవేట్ ఆసుపత్రుల ద్వార లబ్ధిదారుల వివరాలు, లభిస్తున్న సేవలు కూడా అన్లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని, ప్రవేట్ ఆసుపత్రుల,




మేనేజింగ్ డైరక్టర్‌ల డేటాను సేకరించాలని, అందుకుగానూ ప్రవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు, ఓనర్లు, మేనేజింగ్ డైరక్టర్ వివరాలు, పేరు, కాంటాక్ట్ నంబరు, ఆధార్, మెయిల్ ఐడి, పుట్టినతేది మొదలైన వివరాలు అందించాలని, దీంతో పాటు లాబ్ టెక్నిషియన్, ఫార్మసిస్ట్‌ల వివరాలను కూడా గూగుల్ స్ప్రెడ్ షీట్‌లో వెంటనే నమోదు చేయాలని, కాబట్టి ప్రవేట్ ఆసుపత్రుల మేనేజింగ్ డైరక్టర్‌లు ఆరోగ్య నిర్వాహణ సమాచార వ్యవస్థలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందికి సహకరించి వివరాలు పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి బి కళావతిబాయి తెలిపారు. సమీక్షలో జిల్లా అదనపు డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందునాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి వి సుబ్రహ్మణ్యం, స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్‌కుమార్, డిఎస్ఓ వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.